# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి : 12 సంచిక : 10 అక్టోబరు 2023 వెల : రూ.5/-



విజయవాడలో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం




న్యూఢిల్లీలో న్యూస్‌క్లిక్‌పై నిఘాసంస్థల దాడికి నిరసనగా విజయవాడలో జరిగిన ప్రదర్శన



కాకినాడలో జరిగిన ఫెడరేషన్ జిల్లా మహాసభ ప్రారంభోత్సవ కార్యక్రమం



కాకినాడ జిల్లా ఫెడరేషన్ మహాసభ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం జర్నలిస్ట్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గణేష్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించారు.






విజయవాడలో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశ దృశ్యాలు



# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12 అక్టోబరు 2023 సంచిక: 10**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| సంఘ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ ............. | 4 |
| ఇజ్రాయెల్ దాడిలో ఏడుగురు జర్నలిస్టులు హతం ........... | 5 |
| న్యూస్‌క్లిక్‌పై దాడులకు నిరసన ............................... | 6 |
| పశ్చిమగోదావరి జిల్లా సన్నాహక సమావేశం ........................ | 7 |
| న్యూస్‌క్లిక్‌పై అసత్య ఆరోపణలు .......................... | 8 |
| కేబుల్ టివి నిబంధనలకు సవరణలు ...................... | 10 |
| జర్నలిస్టుల ధర్నా ................................. | 11 |
| మీడియాపై దాడులు దారుణం ........................... | 14 |
| జర్నలిస్టుల నిరసన .................... | 15 |
| విశాఖ అభివృద్ధిలో జర్నలిస్టుల సహకారం ....... | 16 |
| జర్నలిస్టుల సంక్షేమం ప్రథమ లక్ష్యం ....... | 17 |
| పండుగ వాతావరణంలో కాకినాడ మహాసభ ............ | 18 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

జి.ఆంజనేయులు
ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్
ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు
వి.గోపి
వి.రామారావు
ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు
కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి
వి.భక్తవత్సలం
ఒ.శాంతి
ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు
జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:



PUBLISHED, PRINTED AND EDITED BY
G. Anjaneyulu on behalf of
Andhra Pradesh Working
Journalists Federation
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads, Musheerabad,
Hyderabad-500 020, A.P. Ph:040-27671067

PRINTED AT
Prajashakthi, M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.

EDITOR
A.Amaraiah
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# ఏ లక్ష్యం కోసం ఈ దాడులు?

మీడియా సంస్థలపై, వ్యక్తులపై, రచయితలపై గత కొంతకాలంగా దాడులు జరుగుతున్నాయి. ఒక పక్క నిఘా సంస్థలు, మరో పక్క జాతీయ పరిశోధనా సంస్థ ఈ దాడులకు తెగబడుతున్నది. అన్యాయాలు, అక్రమాలు, దొంగదారుల్లో అక్రమంగా ఆర్జిస్తున్న వారిని పట్టుకోవడం కోసం ఈ దాడులు సాగితే మంచిదే. కాని అందుకు భిన్నంగా సమాచారాన్ని సమాజానికి అందించే బాధ్యత నిర్వర్తిస్తున్న మీడియా సంస్థలపై ప్రభుత్వ నిఘా సంస్థలు దాడులు సాగించడం శోచనీయం. ఈ సంస్థలపై సాగించిన దాడుల్లో అక్రమాలు జరిగినట్టు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఊతం ఇచ్చినట్టు ఇన్ని రోజులుగా సాగించిన శోధనలో ఆయా నిఘా సంస్థలు బయటపెట్టాయా అంటే అలాంటిదేం లేదు. ప్రభుత్వ కార్యకలాపాలను సాపేక్షంగా విశ్లేషించడాన్ని జీర్ణించుకోలేక మీడియాను భయపెట్టేందుకు ఉద్దేశించి ఈ దాడులు జరుగుతున్నాయనేది సుస్పష్టం. విదేశాల నుంచి నిధులు వస్తున్నాయని గగ్గోలు పెట్టేవారు విదేశీ పెట్టుబడులు మనదేశ వ్యాపారాల్లో పెట్టుకునేందుకు ఎందుకు అవకాశం కల్పించారో చెప్పరు? అందునా మీడియా రంగంలో 74 శాతం నిధులు విదేశాల నుంచి తెచ్చుకునేందుకు అవకాశం కల్పించింది కేంద్ర ప్రభుత్వం కాదా? విదేశీ పెట్టుబడులు ఏ రూపంలో ఏ విధంగా తెచ్చుకునేందుకు అవకాశం ఉందో వారికి తెలియని విషయం కాదు. కానీ సమస్య అది కాదు. ప్రభుత్వ చర్యలను ప్రశ్నించే మీడియా ఉండకూడదని మాత్రమే వారి ఉద్దేశం. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం అన్ని రకాల ఎత్తులు, జిత్తులకు పాల్పడుతున్నారే తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం మీడియా సంస్థలను ఇబ్బంది పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను పక్కన పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తే ఎంతోకొంత మంచి ఫలితాలు సాధించవచ్చు. నిరుద్యోగాన్ని పారద్రోలి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు, మేధోవలసతో మనదేశానికి చెందిన యువకులు ఇతర దేశాలకు తరలి వెళ్లకుండా వారికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు తగిన ఏర్పాటు చేయడంపై దృష్టి సారిస్తే మంచిది. స్వదేశీ ఉత్పత్తులను పెంచి ఎగుమతుల రంగాన్ని విస్తరింపజేయడంపై మన తెలివితేటలను వెచ్చిస్తే మెరుగైన ఫలితాలు సాధించానికి వీలవుతుంది. ఇలా అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తే మీడియా తోడుగా నిలుస్తుంది.

# సంఘ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యకలాపాలను మరింత విస్తృతపరిచేందుకు వీలుగా రాష్ట్ర నాయకత్వం తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. విజయవాడలో సెప్టెంబరు 23న జరిగిన కార్యవర్గ సమావేశం సంఘ నిర్మాణంపై ప్రత్యేకించి చర్చ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలు ఏర్పరచిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లో కమిటీల ఏర్పాటుకు చొరవ చూపాలని కార్యవర్గం జిల్లా కమిటీలను ఆదేశించింది. ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాలను ఏర్పాటుచేసి ఆయా జిల్లాల నుం ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులతో కన్వీనింగ్ కమిటీలను ఏర్పాటుచేయాలని సూచించింది. నియోజకవర్గ కమిటీలు ఏర్పడిన జిలాల్లో అక్కడి నుంచి కన్వీనింగ్ కమిటీల్లో ప్రాతినిధ్యం ఉ ండేట్టు చూడాలని స్పష్టం చేసింది. కార్మిక శాఖకు యాన్యువల్ రిటర్న్ను సమర్పించనందున కొత్త జిలాల సభ్యత్వంతో కూడిన జాబితాలను వెంటనే పంపించాలని జిల్లా శాఖలను ఆదేశించింది. నవంబరు 5వ తేదీ నాటికి సంఘం ఏర్పాటై 16 సంవత్సరాలు పూర్తి చేసుకుని 17వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సంచిక తీసుకురావాలని కార్యవర్గం నిర్ణయించింది. జర్నలిస్టుల స్థితిగతులు నానాటికీ దిగజారిపోతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మీడియాలో ఉన్నవారి పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటుచేయాలని కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర కేంద్రం ఇస్తున్న పిలుపులకు జిల్లా శాఖలు స్పందించి కార్యక్రమాలు చేపడుతు

## రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం

న్నప్పటికీ నిర్మాణంపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరమున్నదని కార్యవర్గం అభిప్రాయపడింది. కొత్తగా ఈ రంగంలోకి వస్తున్నవారి సంఖ్య మరింతగా పెరిగిందని, వారికి మీడియా పట్ల మరింత అవగాహన పెంచేందుకు వీలైన చర్యలు జిల్లా శాఖలు తీసుకోవాల్సి ఉందనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. సోషల్ మీడియా విస్తరణ కారణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు వసున్న సమస్యలను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వనితీరు మరింతగా మెరుగు పరుచుకోవాల్సిన అవసరాన్ని సమావేశం గుర్తించింది. జిల్లాలకు వెళ్ళిన వెంటనే బాధ్యులతో చర్చించి ఉమ్మడి జిల్లా సమావేశ తేదీలను రాష్ట్ర కేంద్రానికి తెలియజేయాలి. సెప్టెంబరు 30వ తేదీ లోగా అన్ని జిల్లాల సమావేశాలు పూర్తయి తాత్కాలిక కమిటీల ఏర్పాటు జరగాలి. ఆ సమావేశాల నాటికి సభ్యత్వ జాబితాలను సిద్ధంచేయాలి.






# ఇజ్రాయెల్ దాడిలో ఏడుగురు జర్నలిస్టులు హతం

పాలస్తీనాపై జరుగుతున్న జియోనిస్ట్ రాజ్య దాడిలో ఇప్పటివరకు ఏడుగురు జర్నలిస్టులను ఇజ్రాయెల్ చంపేసింది. హత్యకు గురైన జర్నలిస్టులు - సయీద్ అల్-తవీల్, మహ్మద్ సుబ్, హిషామ్ అల్-నవాజా, ముహమ్మద్ అల్-సల్హీ, ఇబ్రహీం లాఫీ, ఒమర్ అబూ షావిష్, అసద్ షామ్లిఖ్, ముహమ్మద్ జార్ఘున్. ఇద్దరు జర్నలిస్టులు, నిదాల్ అల్-వహిది, హైతం అబ్దుల్-వాహెద్‌లు కనిపించడం లేదు. 2000 సంవత్సరం నుండి పాలస్తీనా-అమెరికన్ జర్నలిస్ట్ షిరిన్ అబూ అక్లేతో సహా 50 మందికి పైగా జర్నలిస్టులను ఇజ్రాయెల్ రాజ్యం చంపిందని పాలస్తీనా జర్నలిస్టుల సంఘం (పిజెఎస్) నివేదిక తెలియచేస్తోంది. అనేక మంది జర్నలిస్టులు, ముఖ్యంగా పాలస్తీనా జర్నలిస్టులు టియర్ గ్యాస్ గ్రెనేడ్‌లు, రబ్బర్ బుల్లెట్‌లు, తదితర ఆయుధాలతో దాడికి గురయ్యారు. ఒక వైపు, పాలస్తీనా లక్ష్యాన్ని అపఖ్యాతిపాలు చేయడానికి జియోనిస్ట్ రాజ్యం పాశ్చాత్య మీడియాకు, జియోనిస్ట్ అనుకూల లాబీలకు బూటకపు వార్తలను అందిస్తుంది. మరోవైపు, జియోనిస్ట్ హింసా కాండ తెలియకుండా ఆపడానికి మీడియాను అణిచేస్తారు. ఆరోగ్య సౌకర్యాలను తగ్గించడానికి, పాలస్తీనియన్ల మరణాల సంఖ్యను పెంచడానికి పారామెడిక్స్‌ను కూడా చంపేస్తారు. హతేమ్ అవద్‌తో సహా నలుగురు పాలస్తీనా పారామెడిక్స్‌ను ఇజ్రాయెల్ చంపినట్లు పాలస్తీనియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ తెలియచేసింది. వారి అంబులెన్స్‌పై నేరుగా లక్ష్యంగా చేసుకున్న దాడిలో మిగిలిన ముగ్గురు ఖలీల్ అల్-షరీఫ్, యూస్రీ అల్-మస్రీ, అహ్మద్ దహ్మాన్ మరణించారు.

## జర్నలిస్టుల భద్రతకు హామీ ఇవ్వలేం

గాజాలో ఉన్న జర్నలిస్టుల భద్రతపై తాము హామీ ఇవ్వలేమని వార్తా సంస్థలకు ఇజ్రాయిల్ తాజాగా ఒక లేఖలో తేల్చి చెప్పింది. హమాస్‌కు చెందిన అన్ని సైనిక లక్ష్యాలపై దాడి చేస్తున్నాం. తీవ్రవాదులు పౌరులు, జర్నలిస్టులకు దగ్గరలో ఉగ్రవాద కార్యకలాపాలను చేపడుతున్నారు. దాడుల్లో చుట్టుపక్కల భవనాలు ధ్వంసం కావచ్చు. హమాస్ ప్రయోగిస్తున్న రాకెట్లు అదుపుతప్పి గాజాలోనే పడొచ్చు. అందువలన మీ ఉద్యోగుల భద్రతకు మేము హామీ ఇవ్వలేం అని తేల్చి చెప్పింది.

ఈ పరిస్థితులను గమనిస్తే ఈ యుద్ధం కొనసాగే కాలంలో పౌరులతో పాటు చనిపోయే జర్నలిస్టుల సంఖ్య కూడా తక్కువ ఉండే అవకాశం లేదని అర్థమవుతోంది. బహుశా రెండో ప్రపంచ యుద్ధం తరువాత జర్నలిస్టులకు సంబంధించిన దారుణ సంఘటన ఇదే కాబోతోంది. అంతర్జాతీయ సమాజం ఎంతగా ఆందోళన వెలిబుచ్చినా ఫలితం కలిగించడం లేదు.




# న్యూస్ క్లిక్‌పై దాడులకు నిరసన

కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసన్తూ మీడియాపై దాడులకు తెగబడడాన్ని జర్నలిస్ట్ సంఘాలు ఖండించాయి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్, ఏపీజీఎఫ్, సంగమం, జన విజ్ఞాన వేదిక పలు సంస్థలు తీవ్రంగా ఖండించాయి. న్యూఢిల్లీలో అక్టోబరు మూడవ తేదీ ఒకేరోజు 46 మంది జర్నలిస్టులు, రచయితలు, కవులు, కళాకారులపై దాడులు చేసి అరెస్టు చేసిన చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. న్యూస్ క్లిక్‌కు చెందిన ప్రభీర్ పురకాయస్థ పాటు ఆరుగురు జర్నలిస్టులను అరెస్టు చేయడానికి తీవ్రంగా పరిగణించారు. ఈ అరెస్టులకు అరెస్టులకు నిరసనగా జర్నలిస్ట్ సంఘాలు కలిపి సంయుక్తంగా నిరసనలు ఆందోళనలు ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు రాష్ట్రకేంద్రం విజయవాడతో సహా వివిధ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులు స్పందించి ఆందోళనలు చేశారు.

**జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ ప్రజాసంఘాల ధర్నా.**

పత్రికలపై దాడులు చేయడం అంటే ప్రజల గొంతును నొక్కడమే అలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తుందని జర్నలిస్ట్ సంఘాలు,ప్రజా సంఘాలు,న్యాయ వాదులు ముక్తకంఠంతో నిరసన తెలిపారు. ఈ నెల 3 వ తేదీన తెల్లవారుజామున ఢిల్లీ పోలీసులు పలువురు జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేయడంపై సిఐటియు ఉపాధ్యక్షులు రాముడు అధ్యక్షతన కర్నూలు కలెక్టర్ కార్యాలయం గాంధీ విగ్రహం ముందు నల్లజెండాలతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ,కులవివక్ష పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. డి.ఆనంద్ బాబు,ఏపీడబ్ల్యుజెఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఐ. లు రాష్ట్ర నాయకులు కేంగార కుమార్,డి.వెంకటస్వామి,అవాజ్ కమిటీ నాయకులు ఎన్.ఎం.డి షరీఫ్‌లు మాట్లాడుతూ ప్రముఖ జర్నలిస్టులు స్టాండ్-అప్ కమెడియన్‌లు, వ్యంగ్య రచయితలు, శాస్త్రవేత్తలు, సాంస్కృతిక చరిత్రకారులు మరియు వ్యాఖ్యాతల ఇళ్లపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారిపై క్రూరమైన ఉపాచట్టం ద్వారా వివిధ సెక్షన్లు ప్రయోగించి ఎఫ్.ఐ.ఆర్ రాయటం జరిగిందన్నారు. ఇది మీడియాపై, భావప్రకటనా స్వేచ్ఛపై, ప్రాథమిక హక్కుపై హేయమైన దాడి గత తొమ్మిదేళ్లలో, మోడీ ప్రభుత్వం బిబిసి, న్యూస్ లాండ్రీ, దైనిక్ భాస్కర్, భారత్ సమాచార్, ది కాశ్మీర్ వాలా , ది వైర్ వంటి వివిధ మీడియా సంస్థలను అణచివేయడానికి, వేధించడానికి, భయపెట్టడానికి దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తుందన్నారు. ఇప్పుడు న్యూస్ క్లిక్ దానితో సంబంధం ఉన్న వారందరిపై దాడులు చేస్తోందని నిజాన్ని మాత్రమే ప్రజలకు చేరవేసే మీడియా సంస్థలు జర్నలిస్టులపై ఇంత పెద్ద ఎత్తున నిరంకుశ దాడి చేయడం ఆమోదయోగ్యం కాని విషయమని ఇలాంటి దాడులు చేయడం అంటే ప్రజలపై ప్రజా వ్యవస్థపై రాజ్యాంగంపై దాడి చేయడం ఒక్కటే

అన్నారు. ప్రజల తరపున ఉద్యమిస్తున్న మీడియాను లక్ష్యంగా చేసుకుని వారిని హింసించటం అణిచివేసేందుకు చేస్తున్నటువంటి కుట్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య భావాలు కలిగిన ఈ దేశపు పౌరులు, దేశభక్తులందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఈ దాడులు భవిష్యత్ లో పునరావృతం కాకుండా ఉండాలని లేని పక్షంలో ప్రజలు ప్రజాస్వామ్య వాదులతో కలిసి మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతారని భయం వల్ల ఇలాంటి దాడులకు తెగబడ్డారన్నారు. ఈ ధర్నాలో సిఐటియు ఉపాధ్యక్షులు రాజశేఖర్,నగర కార్యదర్శి విజయ్, నరసింహులు, గోపాల్, సుదాకరప్ప, ఏపీడబ్ల్యుజెఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, జిల్లా నాయకులు డి.చంద్ర మోహన్,యూసుఫ్ ఖాన్,వ్యకాస జిల్లా నాయకులు వెంకట్రాముడు, హుసేనయ్య,కెవిపిఎస్ నాయకులు విజయమ్మ,యేసు,తదితరులు పాల్గొన్నారు.





# పశ్చిమగోదావరి జిల్లా సన్నాహక సమావేశం

పశ్చిమగోదావరి జిల్లా కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు కోసం వీరవాసరంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ గుండా రామకృష్ణ అధ్యక్షత వహించారు. సమావేశానికి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు కోశాధికారి ఎ.అమరయ్యలు హాజరైనారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి సభ్యత్వం చేర్పించి నియోజకవర్గ కమిటీలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. అందుకు బాధ్యత తీసుకునేందుకు ముందుకు వచ్చేవారిని గుర్తించి కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం భావించింది. ముందుగా భీమవరంలో నియోజకవర్గ కమిటీని ఏర్పాటు చేస్తామని సమావేశానికి హాజరైన ప్రతినిధులు తెలియజేశారు. ఏలూరు జిల్లా నుంచి జబీర్, శేఖర్‌లు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న నాయకులు తమ తోడ్పాటు అందజేస్తామని వారు తెలిపారు.



# న్యూస్ క్లిక్‌పై అసత్య ఆరోపణలు

ఢిల్లీ పోలీసుల చర్యలపై న్యూస్ ప్రకటన తమపై ఢిల్లీ పోలీసులు రుజువుకు నిలవని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని న్యూస్ కిక్ పోర్టల్ విమర్శించింది. గతంలో అనేకసార్లు ఢిల్లీ పోలీసులు తమ విచారించారని కానీ వారు ఆశించినది ఏమీ లేకపోవడంతో భంగపడ్డారని వ్యాఖ్యానించింది. తమ ఆదాయవివరాలు న్యాయస్థానం ముందే ప్రకటించామని రిజర్వుబ్యాంకు నిబంధనలకు అనుగుణంగానే నిధుల సమీకరణ జరిగిందని వివరించింది. ఢిల్లీ పోలీసులు తమ కార్యాలయంలో ఉద్యోగుల నివాసాలలో సోదాలు నిర్వహించడం, అరెస్టులు చేయడంపై ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. "న్యూస్ పేపర్ కార్యాలయం, జర్నలిస్టుల నివాసాలపై దాడులు చేసేందుకు అవసరమైన మెమోలు ఇవ్వలేదు. స్వాధీనం చేసుకున్న సమాచారం విలువ ఎంతో చెప్పలేదు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా న్యూస్ క్లిక్ ప్రాంగణం, ఉద్యోగుల నివాసాల నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యకలాపాలను కొనసాగనివ్వకుండా మమ్మల్ని నిరోధించే ప్రయత్నంలో మా కార్యాలయాన్ని కూడా మూసివేశారు." అని న్యూస్ క్లిక్ ప్రకటనలో తెలిపింది.

"మా వెబ్‌సైట్‌లో చైనా అనుకూల ప్రచారానికి పాల్పడ్డామని అభియోగంపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారని తెలుసుకున్నాం. పాత్రికేయుల స్వాతంత్ర్యాన్ని గౌరవించడం తెలియని హేతుబద్ధమైన విమర్శలను దేశద్రోహంగా లేదా దేశ వ్యతిరేక ప్రచారంగా పరిగణించే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం." అని ఆ ప్రకటన పేర్కొంది. "2021 నుంచి ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థలను ఉపయోగించి వరుస చర్యలతో న్యూస్ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. మా కార్యాలయాలు ఉద్యోగుల నివాసాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం, ఆదాయపన్ను శాఖ దాడులు నిర్వహించాయి. పరికరాలు లాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫోన్లు మొదలైన వాటిని గతంలోనే స్వాధీనం చేసుకున్నారు. ఈ మెయిల్స్‌ను సమాచార మార్పిడులను మైక్రోస్కోప్‌లో విశ్లేషించారు. బ్యాంక్ స్టేట్మెంట్లు, ఇన్వాయిసులు, చేసిన ఖర్చులు న్యూస్ క్లిక్ ఆదాయ వనరులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంస్థలు పరిశీలిస్తున్నాయి. మా సంస్థకు చెందిన డైరెక్టర్లను. ఇతర వ్యక్తులను ప్రభుత్వ ఏజెన్సీలలో గంటల తరబడి విచారించాయి." అని వివరించింది. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా మనీ ల్యాండరింగ్ కు పాల్పడుతోందని ఆరోపిస్తూ న్యూస్ క్లిక్ పై ఈడి ఫిర్యాదు దాఖలు చేయలేక పోయింది. ఐపిసి కింద న్యూస్ క్లిక్‌పై నేరాలు వేస్తూ వెళ్లిన పోలీసులకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఛార్జ్ సీటు దాఖలు చేయలేకపోయింది. ఆదాయ పన్ను శాఖ న్యాయస్థానాల ఎదుట తన చర్యలను సమర్థించుకోలేకపోయింది. గత కొన్ని నెలలుగా ప్రబీర్ పురకాయస్థను ఈ సంస్థలు కనీసం విచారణకు కూడా పిలవలేదు." అని న్యూస్ క్లిక్ తెలిపింది.



ఢిల్లీలోని న్యూస్‌క్లిక్ కార్యాలయానికి సీల్ వేసిన దృశ్యం

# కేబుల్ టివి నెట్‌వర్క్ నిబంధనలకు సవరణలు

**ఇక ఆన్లైన్ ద్వారా ఎంఎస్ సోలా రిజిస్ట్రేషన్ రెన్యువల్స్ '**



కేంద్ర ప్రభుత్వం కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ రూల్స్ 1994 సవరణలు చేసింది. మల్టిపుల్ సిస్టం ఆపరేటర్స్ (ఎం.ఎస్.వో) రిజిస్ట్రేషన్, రెన్యువల్‌కు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. కేబుల్ ఆపరేటర్లు తమ మౌలిక వసతులను బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ ప్రొవైడర్స్‌తో పంచుకొని చిట్టచివరి ఇంటి వరకు ఇంటర్నెట్ పెరవేసుకుపోయేలా చేయడానికి కొత్త నిబంధనలను చేర్చింది. ఎంఎస్ఓలు ఇకమీదట తమ పేర్ల రిజిస్ట్రేషన్, లైసెన్స్ రెన్యువల్ కోసం కేంద్ర సమాచార ప్రసార శాఖలకు చెందిన బ్రాడ్ కాస్ట్ సేవా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఒకసారి ఇలా దరఖాస్తు చేసుకున్న ఎం.ఎస్.వోలటు పదేళ్ల కాలానికి రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ సర్టిఫికేట్ ఇస్తారు. ఇందుకోసం ప్రాసెసింగ్ ఫీజు కింద లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాలం చెల్లడానికి రెండు నుంచి ఏడు నెలల ముందు రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సులభవాణిజ్య విధానంలో భాగంగా ఈ కొత్త పద్ధతిని తీసుకువచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దీనివల్ల కేబుల్ ఆపరేటర్లు తన సేవలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి వీలవుతుందని దీనివల్ల రంగంలోకి విదేశీ పెట్టుబడును ఆకర్షించడానికి సాధ్యమవుతుందని తెలిపింది. ఇదివరకు కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ రూల్స్ 1994 కింద కేవలం తాజా ఎంఎస్ఓ రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగేవి. వాటి కాల పరిమితి ఎంతవరకు అన్నదానిపై స్పష్టత ఉండేది కాదు. ఇప్పుడు కొత్త వాటితోపాటు పాత వాటి రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పదేళ్ల కాళ్ల పరిమితిని విధించారు. కేబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బ్రాడ్‌బ్యాండ్ ప్రొవైడర్స్‌తో పంచుకోవడానికి అనుమతి ఇవ్వడం వల్ల అదనపు ఆదాయం పొందడానికి వీలవుతుందని దీనివల్ల ఇంటర్నెట్ ప్రొవైడర్లకు మౌలిక వసతులపై అదనపు ఖర్చు తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.



**అనారోగ్యానికి గురైన సీనియర్ జర్నలిస్ట్ మోజెస్ బాబును పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా నాయకత్వం**

సర్క్యులర్ నెం. 53/2021/ప్రధానకార్యదర్శి ది: 16-09-2023

రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు,

మిత్రమా!

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) కార్యవర్గ సమావేశం 2023 సెప్టెంబరు 15వ తేదీ విజయవాడ బాలోత్సవ భవన్ ఆడిటోరియంలో ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగింది. తొలుత ఫెడరేషన్ కార్యదర్శి ఒ.శాంతి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు. గత సమావేశం నుంచి ఇప్పటివరకు మరణించిన జర్నలిస్టులకు సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించింది. అధ్యక్షుని తొలి పలుకుల అనంతరం ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు కార్యకలాపాల నివేదిక, 2023 మే నుంచి 2023 ఆగస్టు వరకు జమాఖర్చుల నివేదిక ఆదాయ వ్యయాల వివరాలను కార్యవర్గం ముందుంచారు.

సమావేశానికి వివిధ కారణాల రీత్యా హాజరుకాలేకపోతున్నట్లు బ్రహ్మం, భక్తవత్సలం, బిఎన్ ప్రసాద్‌లు తెలియజేశారు.

కార్యవర్గ సమావేశంలో సంఘ ప్రస్తుత పరిస్థితి, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు బాధ్యతలను నిర్వర్తించడంలో అనుసరిస్తున్న వైఖరిపై సుదీర్ఘంగా చర్చించారు. గత కార్యవర్గ సమావేశంలో చేసిన నిర్ణయాలలో మే 29 ఆందోళన బాగా నిర్వహించినప్పటికీ సంఘ నిర్మాణంపై జిల్లా శాఖలు తగిన శ్రద్ధ వహించడం లేదనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. సంఘ ఆర్థిక పరిస్థితిపై సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. జిల్లా శాఖలు చెల్లించాల్సిన సభ్యత్వం, ఇతర బకాయిలపై స్పందించాలని కోరింది. సమావేశంలో జరిగిన చర్చల్లో బి.గోరంట్లప్ప, నాగేంద్ర, జి.శ్రీధర్, రత్నాకర్, జబీర్, ఈశ్వర్, జి.శ్రీనుబాబు, అధికారి, సుధాకర్, జి.రామకృష్ణ, ఎం.బి.నాథన్, నరసింహరాజు, వి.నవీన్‌రాజు, షేక్ మున్ని, శంకరరావు, పి.పరమేశ్వరరావు, ఒ.శాంతి, టి.మద్దులేటి పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఉమ్మడి జిల్లాల కార్యవర్గాలను తక్షణం సమావేశ పరిచి కొత్త జిల్లాల తాత్కాలిక కమిటీలను ఏర్పాటు చేయాలని, సంఘ పటిష్టతకు ప్రత్యేక సంచిక తీసుకురావాలనే అభిప్రాయం వ్యక్తమైంది. కార్యవర్గంలో సభ్యులు ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకుని కార్యవర్గం పరిమితమైన నిర్ణయాలను చేసింది. వాటి అమలుకు అన్ని జిల్లా శాఖలు తప్పనిసరిగా స్పందించాలని కోరింది.

కార్యవర్గ నిర్ణయాలు: 1. జిల్లాలకు వెళ్ళిన వెంటనే బాధ్యులతో చర్చించి ఉమ్మడి జిల్లా సమావేశ తేదీలను రాష్ట్ర కేంద్రానికి తెలియజేయాలి. సెప్టెంబరు 30వ తేదీ లోగా అన్ని జిల్లాల సమావేశాలు పూర్తయి తాత్కాలిక కమిటీల ఏర్పాటు జరగాలి. ఆ సమావేశాల నాటికి సభ్యత్వ జాబితాలను సిద్ధంచేసి కొత్త జిల్లాల ప్రాతిపదికన రాష్ట్ర కేంద్రానికి అందజేయాలి.

**2.** నవంబరు 5వ తేదీ నాటికి సంఘం ఏర్పాటై 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని జిల్లా శాఖలు ఆ రోజు ఫెడరేషన్ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించాలి. ఆ సందర్భంగా జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే విషయం జిల్లా కార్యవర్గ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి.

**3.** ఫెడరేషన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సంచికను తీసుకురావాలి. ఆ సంచికకు కొత్త జిల్లా కమిటీలు ప్రతి జిల్లా నుంచి 50 వేల రూపాయలు ప్రకటనలు సేకరించి పంపాలని కార్యవర్గం ఆదేశించింది.

**4.** జర్నలిస్టుల ఆత్మహత్యలు పెరిగాయి. వృత్తి పనులకు తోడు ఇతర భారాల కారణంగా మానసిక వత్తిడితో చనిపోయిన వారున్నారు. ఇక దాడుల మాట సరేసరి. వృత్తి ప్రమాణాలు పడిపోతున్నాయని, వ్యాపార సంస్కృతి పెరిగిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల మధ్య మీడియా బతికి బట్ట కట్టడమేకాక వృత్తి ప్రమాణాలను నిలబెట్టుకోవాల్సి ఉంది. అందుకు జర్నలిస్టు ఫెడరేషన్ చేసే ప్రయత్నానికి ప్రభుత్వం, ప్రజాస్వామికవాదుల సంపూర్ణ సహకారం అవసరం.

దానికితోడు ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా రంగ స్థితిగతుల్ని అధ్యయనం చేసి ఆ రంగం సజావుగా నిలబడేందుకు తగిన తోడ్పాటు ఇచ్చేందుకు ఫెడరేషన్ కోరుతున్న విధంగా మీడియా కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కొత్త జిల్లా శాఖల కమిటీలతో నిత్యనూతనంగా పనిచేసేందుకు అన్ని జిల్లా శాఖలు సిద్ధం కావాలని కోరుకుంటూ.....

అభివందనాలతో....

భవదీయుడు



(జి.ఆంజనేయులు)

ప్రధానకార్యదర్శి



**కడప జిల్లా వేంపల్లిలో జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండిస్తూ అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కర్నూలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు**



**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లాకు నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందిస్తున్న ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ**



# గజ్వేల్‌లో జర్నలిస్టు ఆత్మహత్య

సిద్దిపేట జిల్లా, గజ్వేల్ కేంద్రంగా ఓ పత్రికలో పనిచేస్తున్న రిపోర్టర్ వేణుగోపాల్(34) చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి నుండి బయలుదేరిన అతను తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేణు ఆచూకీ కోసం రంగంలోకి దిగిన పోలీసులు, గజ్వేల్ పట్టణంలోని ఎర్రకుంటలో అతని మృతదేహాన్ని కనుగొన్నారు. ఆన్లైన్ అప్పుల భారం, వాటి వేధింపులు భరించలేక వేణు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతునికి భార్య, రెండేళ్ల వయస్సున్న ఇద్దరు కవల ఆడ పిల్లలున్నారు.

**మృతదేహం సందర్శన**

ఈ సమాచారాన్ని అందుకున్న వెంటనే పెద్దఎత్తున జర్నలిస్టులు గజ్వేల్ వెళ్లి మార్చురీలో వేణు మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వేణు అకాల మరణం తీరని విషాదాన్ని మిగిల్చినట్లు వేణుతో కలిసి పనిచేసిన సహచరులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వేణు కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వేణు ఆత్మహత్యకు అటువంటి స్థితి మరో జర్నలిస్టుకు రాకుండా చూసేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని జర్నలిస్టులు కోరారు. వేణు మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్సు (ఎన్.ఎ.జె) ప్రగాఢ సంతాపం ప్రకటించింది. పలువురు గజ్వేల్ పాత్రికేయులు మార్చురీలో వేణు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.



**విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని కలిసి మీడియాపై జరుగుతున్న దాడుల గురించి వివరించిన ఫెడరేషన్ ప్రతినిధులు**

# ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టును నిరసిస్తూ జర్నలిస్టుల ధర్నా

ఢిల్లీలో న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టును నిరసిస్తూ.. పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ..ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్లో జర్నలిస్టులు ధర్నా చేపట్టారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రవి కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్ మాట్లాడుతూ రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని కేంద్ర, ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి తప్ప అరికట్టే చర్యలు చేపట్టలేదని అన్నారు.అలాగే యూనియన్ జిల్లా నాయకులు కాంతారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని నెపంతో ఢిల్లీలో న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురాక్కయస్థను అరెస్ట్ చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులు చేపట్టిన ఉద్యమాలకు అనుకూలంగా వార్తలు రాయడంతో కేంద్ర ప్రభుత్వం ఆయనపై కక్ష సాధింపులు చర్యలు చేపడుతుందని అన్నారు మీడియాపై దాడులు,అక్రమ కేసులు బనాయించడం ముమ్మాటికీ పత్రికా స్వేచ్ఛను హరించడమేనని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి. కొండలరావు, కార్యదర్శి పి. రామకృష్ణ, యూనియన్ ప్రతినిధులు పి. అజయ్,గంట శ్రీనివాసరావు, బాషా, రాజా, రమేష్,పి.నాగ, కె. మోహన్ బాబు, పి. రామారావు, కె. గణేష్, పి. సత్యనారాయణ, నటరాజ్, గంగాధర్, బొడ్డేడ శ్రీను,నాయుడు, కువార్,మణి కుమార్,ఎన్. వెంకటరమణ,,దేవుడు బాబు, స్వామి,బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుపై దాడి చేసినవారిపై చర్యలు

అనకాపల్లి జిల్లా పరవాడ విశాలాంధ్ర రిపోర్టర్ పల్లి వెంకటరమణపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. వెంకటేష్, బి. ఈశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమాచారం అందించే జర్నలిస్టులపై దాడులు జరగడం పరిపాటిగా మారిందని, ఈ ధోరణి అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విశాలాంధ్ర విలేకరి పల్లి వెంకటరమణకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు నిరోధించేందుకు వీలుగా చట్టపరమైన రక్షణ అవసరమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ చాలాకాలంగా కోరుతున్నదని చెప్పారు. విధినిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగికి ఎటువంటి రక్షణ ఉంటుందో అలాంటి రక్షణ విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టుకు కూడా కల్పిస్తే జర్నలిస్టులపై దాడుల నిరోధానికి వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ దిశగా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# మీడియాపై దాడులు దారుణం

జర్నలిస్టులపై దాడులు దారుణమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు మద్ద యాదవ్ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఢిల్లీలో జర్నలిస్టులపై దాడులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మద్దయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయంగా వార్తలు రాసే జర్నలిస్టులపై పత్రికలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఈనెల3 తేదీన ఢిల్లీ పోలీసులు ఎన్ఫోర్స్మెంటు అధికారులు పలువురు జర్నలిస్టులు, స్టాండ్-అప్ కమెడియన్‌లు, వ్యంగ్య రచయితలు, శాస్త్రవేత్తలు, సాంస్కృతిక చరిత్రకారులు , వ్యాఖ్యాతల ఇళ్లపై దాడులు చేయడం దారుణం అన్నారు.. వారిపై క్రూరమైన యు ఏ పి ఏ చట్టం ద్వారా వివిధ సెక్షన్లు ప్రయోగించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సమంజసం కాదన్నారు.

మీడియాపై, భావప్రకటనా స్వేచ్ఛపై, ప్రాథమిక హక్కుపై హేయమైన దాడి అన్నారు. 9 సంవత్సరాల లో మోడీ ప్రభుత్వం బిబిసి, న్యూస్ లాండ్రీ, దైనిక్ భాస్కర్, భారత్ సమాచార్, ది కాశ్మీర్ వాలా , ది వైర్ వంటి వివిధ మీడియా సంస్థలను అణచివేయడానికి, వేధించడానికి భయపెట్టడానికి దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తుందని విమర్శించారు. ఇప్పుడు న్యూస్ క్లిక్ దానితో సంబంధం ఉన్న వారందరిపై దాడులు చేస్తోందని తెలిపారు. నిజాన్ని మాత్రమే ప్రజలకు చేరవేసే మీడియా సంస్థలు, జర్నలిస్టులపై ఇంత పెద్ద ఎత్తున నిరంకుశ దాడి చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు .ప్రజల తరపున ఉద్యమిస్తున్న మీడియాను లక్ష్యంగా చేసుకుని వారిని హింసించటం, అణిచివేసేందుకు చేస్తున్నటువంటి కుట్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే గురుతర బాధ్యత నిర్వర్తించే మీడియా సంస్థలపై నిఘాసంస్థలు తెగబడడం ప్రభుత్వ వైఖరికి అద్దింపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, సూర్య నరసింహారెడ్డి, డివిజన్ కార్యదర్శి స్వతంత్ర టీవీ రిపోర్టర్ షాషావలి, మండల అధ్యక్షులు ప్రజాశక్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సాక్షి చెన్నయ్య, మండల ఉపాధ్యక్షులు నేను సైతం మధు, సిటీ కేబుల్ రఘురామిరెడ్డి, జర్నలిస్టు యూనియన్ నాయకులు సూర్య రాజేష్ ,టీవీ 5 సుబ్బయ్య, 10 టీవీ శ్రీకాంత్, మావారధి బాలయ్య, అక్షర విజేత వెంకటరాముడు, మనోహర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు






# న్యూస్ క్లిక్‌పై దాడులకు జర్నలిస్టుల నిరసన

కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ మీడియాపై దాడులకు తెగబడడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నాయి. న్యూఢిల్లీలో అక్టోబరు మూడవ తేదీ ఒకేరోజు 46 మంది జర్నలిస్టులు, రచయితలు, కవులు, కళాకారులపై దాడులు చేసి అరెస్టు చేసిన చర్యను ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. న్యూస్ క్లిక్ కు చెందిన ప్రభీర్ పురకాయస్థ పాటుఆరుగురు జర్నలిస్టులను అరెస్టు చేయడానికి తీవ్రంగా పరిగణిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నది. బావస్వేచ్ఛకు అడ్డం పట్టే కవులు, కళాకారులు, రచయితలపై ప్రభుత్వాలు కత్తిగట్టడం వల్ల వారికే నష్టం జరుగుతుంది తప్ప ప్రభుత్వ, ఎలాంటి ప్రయోజనాన్ని పొందలేదన్నారు. నిర్బంధంతో స్వేచ్ఛకు అడ్డుకట్ట వేయాలనుకునేవారు కాలగర్భంలో కలసిపోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఫెడరేషన్ కేంద్రప్రభుత్వానికి గుర్తు చేసింది. నియంతలు కూడా భావవ్యక్తీకరణకున్న బలాన్ని అర్థం చేసుకున్నారని నెపోలియన్ లాంటి పాలకుడు, యుద్ధవీరుడు కూడా కలానికి, గళానికి ఉన్న బలాన్ని గుర్తించిన విషయం ఇక్కడ మరచిపోరాదని చెప్పారు. ఈ అరెస్టులకు అరెస్టులకు నిరసనగా తక్షణమే అన్ని జిల్లా శాఖలు సంయుక్తంగా ఏపీ బీజేఏతో కలిపి సంయుక్తంగా నిరసనలు ఆందోళనలు ధర్నాలు ప్రదర్శనలు నిర్వహించాలని కోరింది. ఆ విజ్ఞప్తి మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో న్యూస్‌క్లిక్‌పై నిఘాసంస్థలు చేసిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. విజయవాడలో లెనిన్ సెంటర్ నుంచి ధర్నా చౌక్ వరకు ప్రదర్శన జరిగింది. ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు నేతృత్వంలో పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో నిరసన ప్రదర్శన జరిగింది. అదేరోజు అక్కడ జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా ఫెడరేషన్ సమావేశానికి హాజరైన నాయకులు, సభ్యులు పెద్దసంఖ్యలో ప్రదర్శనలో పాల్గొన్నారు. కర్నూలు, విశాఖపట్నం, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, ఒంగోలు తదితర కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. కొన్ని జిల్లాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. ప్రత్యేకించి కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లోని జర్నలిస్టులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విశాఖ అభివృద్ధిలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది

## ఘనంగా జర్నలిస్టుల దసరా సంబరాలు

## విశేషంగా అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని వారి సహకారంతో మరింత ప్రగతి కోసం కృషి చేద్దామని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. అక్టోబరు 22న ఇక్కడ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట అసోసియేషన్ లు సంయుక్తంగా దసరా సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జివిఎల్ మాట్లాడుతూ సమాజం కోసం నిరంతరం పాటుపడే జర్నలిస్ట్ లు అంటే తనకు ఎంతో మక్కువ అన్నారు. నిరంతరము బిజీ గా గడిపే జర్నలిస్ట్ లు కుటుంబాలతో దసరా వేడుకలు లు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విశాఖ అభివృద్ధికి కేంద్రం సహకారంతో నిరంతరం కృషి చేస్తానన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ ప్రగతి పథంలో జర్నలిస్టులు కూడా కీలకపాత్ర పోషించారని కొనియాడారు. విజయదశమి పర్వదినం అంటే చెడు పై మంచి సాధించే విజయమని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వీసీ ఆకాంక్షించారు. దేశంలోనే విశాఖ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచింది అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా విజయదశమి పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు.



ఈ ఏడాది కూడా వినాయక చవితి, దసరా వేడుకలు వైభవంగా జరిపామన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. పాత్రికేయుల సంక్షేమానికి నిరంతరము కృషి చేస్తా నన్నారు. నగర అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ అందరి సహకారంతోనే తాము పలు జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు వంటి అనేక సమస్యలు పరిస్కారానికి జాతీయ, రాష్ట్ర స్థాయి లో పాటు పడుతున్నట్లు చెప్పారు.. దసరా సందర్భంగా మౌనిక అద్వర్యము లో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు విశేషము గా అలరించాయీ.. ఈ కార్య క్రమం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. శ్రీనివాసరావు, కార్య దర్శి బి.అనూరాధ, రాష్ట ఉపాధ్యక్షులు బి. ఈశ్వర రావు, బ్రాడ్ కాస్ట్ అద్యక్షులు ఇరోతి ఈశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు డి. రవి కుమార్, ఎ. సాంబ శివరావు, ఉపాధ్యక్షులు మధు, యర్రపోతు రామకృష్ణ, పితాని ప్రసాద్, బి.శివ ప్రసాద్, రామ కృష్ణ,కోశాధికారి సీతారామ మూర్తి తదితరులు పాల్గొన్నారు





# ఆలూరు నియోజకవర్గ నూతన కమిటీ

మొట్టమొదటిసారి కర్నూలు జిల్లా కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షులుగా మోహన రాజు,(10 టీవీ ) కార్యదర్శిగా కృష్ణ (ప్రజాశక్తి) 20 మంది తో నూతన కమిటీని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు నాగేంద్ర,ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జ్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఎన్నిక చేయడం పట్ల ఆలూరు జర్నలిస్ట్ లలో నూతనోత్సాహం వెల్లువిరిసింది. మరింత మంది జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకుంటారని సంఘాన్ని మరింత బలోపేతంగా ఉండేలా కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.






# జర్నలిస్టుల సంక్షేమం ప్రధమ లక్ష్యం

జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల సాధనకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తున్నదని నర్సీపట్నంలో జరిగిన అనకాపల్లి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఫెడరేషన్ నాయకులు స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వర్, కార్యదర్శి గంట్ల శీనుబాబు పాల్గొని ఫెడరేషన్ చేస్తున్న కార్యకలాపాల గురించి వివరించారు. ఫెడరేషన్ విశాఖ మహానగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం లక్ష్యంగా ఫెడరేషన్ చేస్తున్న కృషిని వివరించారు. నిరంతరంగా సాగించిన పోరాట ఫలితంగానే జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన రీతిలో ఆరోగ్య బీమా పథకం అమలవుతున్నదని చెప్పారు. అటువంటి పట్టుదలతోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు సాధించాలని ఫెడరేషన్ కంకణం కట్టుకున్నదన్నారు. గత ప్రభుత్వ హయాం నుంచి ఈ పోరాటం కొనసాగుతున్నదని, ఫెడరేషన్ కృషి వల్లనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల అంశాన్ని చేర్చిందన్నారు. ఈ ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యేలోగా జర్నలిస్టుల ఇళ్లస్థలాలు సాధించగలమనే నమ్మకం ఉన్నదన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం సాధించుకోవడమనే మరో లక్ష్యం మనముందున్నదన్నారు. ఇప్పటికే దేశంలోని దాదాపు 13 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలవుతున్నదని చెప్పారు. దేశంలో అత్యధికంగా తమిళనాడు రాష్ట్రంలో నెలకు 12 వేల రూపాయలు జర్నలిస్టులు పెన్షన్‌గా పొందుతున్నారని వివరించారు. అంతకంటే మెరుగైన రీతిలో పెన్షన్ సదుపాయాన్ని పొందేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. వృత్తి నైపుణ్యం ఎంత పెంచుకున్నప్పటికీ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా పెరిగినప్పటికీ మీడియా యాజమాన్యాల వైఖరి కారణంగా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు నిందలు మోయాల్సి వస్తున్నదని ఆ ధోరణి మారేందుకు వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్ నియమించి మీడియా స్థితిగతులను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు.




# పండుగ వాతావరణంలో కాకినాడ మహాసభ

## ఎపిడబ్ల్యుజెఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టఏపీడబ్ల్యుజేఎఫ్ఊ కాకినాడ జిల్లా మొదటి మహాసభ కాకినాడ నందునిర్వహించారు. కాకినాడ మెడికల్ కాలేజ్ ఆడిటోరియం నందు కాకినాడ జిల్లా మహాసభను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు చిక్కాల దొరబాబు, ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, వర్కింగ్ జర్నలిస్ట్ పత్రిక ఎడిటర్ అమరయ్య హాజరయ్యారు. ఈ సభకు వాతాడ నవీన్ రాజ్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులు పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ చాలా యూనియన్లు ఉన్నప్పటికీ ఏపీడబ్ల్యూజేఎఫ్ కు ప్రత్యేకత ఉందని, 16 ఏళ్ళ కాలంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు అనేకకార్యక్రమాలు నిర్వహించారని, సంగం ఎంత పటిష్టంగా ఉండటానికి నవీన్ రాజ్ కృషి ఎంతో ఉందన్నారు. జర్నలిజంపై అంకితభావంతో ప్రేమతో పనిచేస్తే పని చేస్తే అందులో ఉండే కష్టం తెలియదని, నేటి జర్నలిజం లో అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో హామీ కూడా అతి త్వరలోనే నెరవేర్చడం జరుగుతుందన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే ఇల్లల విషయంలో చర్చలు జరుగుతున్నాయని తెలియజేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభలో సంఘానికి సంబంధించి రివ్యూ సమావేశం నిర్వహించగా అతిధుల ప్రసంగం అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. విందు అనంతరం నూతన కమిటీ ఎన్నికను అమరయ్య ప్రకటించారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ కాకినాడ జిల్లా నూతన అధ్యక్షులుగా వాతాడ నవీన్ రాజ్, ఉపాధ్యక్షులుగా నాయుడు, జి శోభన్ బాబు, ఆనంద్, ఎంవి రమణ, బోట్ల లోవరాజు, బిందాన సురేష్, వీధి గోపీనాథ్, కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిలు సురేంద్ర, అలమండ ప్రసాద్, ఎస్ మదన్, కే సత్య, రామకృష్ణ, గుత్తుల మల్లేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబి, మీడియా సెక్రెటరీ పుర్రె త్రినాథ్, లీగల్ అడ్వైజర్ పృథ్వీరాజ్, సభ్యులుగా అశోక్, కొత్తపల్లి రాంబాబు, వి స్టాలిన్, నానాజీ, బత్తిన తాతాజీ, హసేన్, మదన్, ఏ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీబీజేఏ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా సెక్రటరీ కోట నూకరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# పత్రికా స్వేచ్ఛకు ముప్పు

–ఆర్.కె.మిశ్రా
సామాజిక, రాజకీయ విశ్లేషకులు

దినపత్రికలు, నిర్దిష్ట కాలవ్యవధిలో వెలువడే ఇతర పత్రికల రిజిస్ట్రేషన్ బిల్లును ఇటీవల రాజ్యసభ ఆమోదించింది. అందులోని కొన్ని నిబంధనలు పత్రికా స్వేచ్ఛను హరించేలా ఉన్నాయన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పత్రికా స్వేచ్ఛలో భారత్ 161వ స్థానంలో నిలుస్తోంది. ఇలాంటి శాసనాలు పత్రికా స్వేచ్ఛను మరింత దెబ్బతీసే ప్రమాదం ఉంది.

వలస పాలననాటి చట్టాలను రద్దు చేసి, వ్యాపార సౌలభ్యం కల్పిస్తామనే మిషతో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛకు కళ్లాలు బిగించాలని చూస్తోందా? ఇటీవల రాజ్యసభ ఆమోదించిన దినపత్రికలు, నిర్దిష్ట కాలవ్యవధిలో వెలువడే ఇతర పత్రికల (పీరియాడికల్స్) రిజిస్ట్రేషన్ బిల్లుపై ఇదే సందేహం వ్యక్తమవుతోంది. ఇది 1867నాటి పత్రికలు, పుస్తకాల రిజిస్ట్రేషన్ (పీఆర్బీ) చట్టం స్థానంలో అమలులోకి వస్తుంది. ఈ బిల్లుపై చర్చకు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకుర్ సమాధానమిచ్చారు. సమాచార సాధనాలకు, ప్రచురణ రంగానికి వ్యాపార సౌలభ్యం కల్పించడానికే ఈ బిల్లు తెచ్చామని వివరించారు. ఆయన మాటలను భారత సంపాదకుల సంఘం (ఎడిటర్స్ గిల్డ్–ఈజీఐ) ఏమాత్రం విశ్వసించడం లేదు.

**దుర్వినియోగ భయం**

భారత్‌లో వార్తల ప్రచురణకు ఈ బిల్లు ఆటంకాలు సృష్టించకూడదని ఎడిటర్స్ గిల్డ్ కోరింది. ప్రచురణకర్తల కార్యకలాపాల్లోకి తనిఖీల పేరుతో రిజిస్ట్రార్ చొరబడకూడదని సూచించింది. రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్‌కే పరిమితం కావాలి తప్ప రెగ్యులేషన్ (నియంత్రణ)కు దిగకూడదని కోరింది. పత్రికా స్వేచ్ఛను గౌరవించాలని, నియంత్రణ సంస్థలు ఇష్టానుసారం పత్రికల కార్యకలాపాల్లో జోక్యం చేసుకుని, వాటిని మూసివేయించడానికి తమ అధికారాలను దుర్వినియోగం చేయకూడదని సూచించింది. లోక్‌సభ ఈ బిల్లును పార్లమెంటు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపి, లోతైన చర్చకు అవకాశం కల్పించాలని ప్రతిపాదించింది. దేశ భద్రతకు భంగం కలిగించే కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తి తన పత్రికను రిజిస్టర్ చేయించుకోవడానికి ఈ బిల్లు అనుమతించదు. ఇప్పటికే నమోదైన పత్రిక రిజిస్ట్రేషన్‌ను ఇదే కారణంపై రద్దు చేయవచ్చు. 1967నాటి చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) నిబంధనలను, అటువంటి ఇతర శాసనాలను ఇప్పటికే నిరంకుశంగా ప్రయోగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏలినవారు ఈ చట్టాలకు తమకు అనువైన భాష్యాలు చెబుతూ ప్రత్యర్థులను శిక్షిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అలాంటప్పుడు దినపత్రికలు, వార, పక్ష మాస తదితర పత్రికల రిజిస్ట్రేషన్ బిల్లు నిబంధనలను వారు దుర్వినియోగం చేయరన్న నమ్మకం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. పాత్రికేయులను, పత్రికా ప్రచురణకర్తలను శిక్షించడానికి నూతన చట్టాన్ని ప్రయోగించే ప్రమాదం ఉందన్న ఆందోళనా వ్యక్తమవుతోంది. ఏదైనా పత్రికా కార్యాలయంలోకి ప్రవేశించి, తనిఖీలు చేసి, పత్రాలు స్వాధీనం చేసుకుని, ప్రశ్నలు అడిగే అధికారాన్ని బిల్లు పత్రికా రిజిస్ట్రార్‌కు కట్టబెట్టడాన్ని ఎడిటర్స్ గిల్డ్ ప్రశ్నిస్తోంది.

**సుదీర్ఘ నిర్బంధం**

రిజిస్ట్రేషన్, దాని రద్దు విషయంలో ఉగ్రవాద చర్య, చట్టవిరుద్ధ కార్యకలాపాలు అనే పదాలకు యూఏపీఏ చట్టమిచ్చే నిర్వచనాలే వర్తిస్తాయని కొత్త బిల్లు పేర్కొంటోంది. ఇప్పటికే యూఏపీఏ నిబంధనల దుర్వినియోగం జరిగిందని ఎడిటర్స్ గిల్డ్ పేర్కొంది. సిద్దిఖ్ కప్పన్ అనే పాత్రికేయుడి ఉదంతమే దీనికి నిదర్శనం. ఉత్తర్ ప్రదేశ్‌లోని హత్రాస్‌లో సామూహిక మానభంగం, హత్య ఉదంతంపై వార్త రాయడానికి వెళ్తున్న కప్పన్‌ను 2020 అక్టోబర్‌లో యూపీ పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై యూఏపీఏ చట్టంతో పాటు భారత శిక్షాస్మృతి (ఐపీసీ) 2020నాటి సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం కిందా అనేక కేసులు పెట్టారు. వాటిలో మొదటి కేసులో ఆయనకు సుప్రీంకోర్టు 2022 సెప్టెంబరులో బెయిలు ఇచ్చింది. అయినా, వేరే కేసులో దర్యాప్తు జరుగుతోందంటూ పోలీసులు కప్పన్‌ను జైల్లోనే ఉంచారు. రెండో కేసులో డిసెంబరు 23న అలహాబాద్ హైకోర్టు బెయిలు ఇచ్చింది. విధానపరమైన ఆలస్యాలంటూ పోలీసులు ఆయన్ను ఫిబ్రవరి రెండు వరకు జైలులో ఉంచారు. ఏతావతా 850 రోజులపాటు కప్పన్ జైలులో ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలయ్యారు. పాత్రికేయులను ఇలా దీర్ఘకాలం నిర్బంధించిన ఘటనలు మరికొన్ని జరిగాయి. దినపత్రికలు, నిర్దిష్ట కాలవ్యవధిలో వెలువడే ఇతర పత్రికల రిజిస్ట్రేషన్ బిల్లు–2023 నిబంధనల అమలుకు విధివిధానాలను నిర్ణయించే అధికారాన్ని బిల్లు కేంద్ర ప్రభుత్వానికి ఇస్తోంది. ఇలాంటి అధికారాన్ని పదేపదే దుర్వినియోగం చేయడం చూస్తూనే ఉన్నాం. వివిధ చట్టాల కింద నియమ నిబంధనలను రూపొందించే అధికారాన్ని ఏకపక్షంగా, అతిగా ఉపయోగించడం రివాజు అయిపోయింది. 2021, 2023 సమాచార సాంకేతిక చట్టం నిబంధనల విషయంలో జరిగింది ఇదే. ఏ నిబంధనలైనా చట్టంలోనే పొందుపరచాలి తప్ప మళ్ళీ ప్రత్యేకంగా వాటి రూపకల్పన, అమలు అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెట్టడం సరికాదు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటమే శరణ్యం



అనకాపల్లి జిల్లా: దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటమే శరణ్యమని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. వెంకటేష్, బి. ఈశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయం హాలులో జరిగిన అనకాపల్లి ప్రెస్ క్లబ్ సమావేశంలో వీరు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరునెలల కాలంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి గుడివాడ అమర్ హామీ ఇచ్చి మాట తప్పారని అన్నారు. మరో మూడు నెలల్లో మళ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఇంకా దాటవేత ధోరణి అనుసరిస్తున్న మంత్రి అమర్ తో చివరిసారిగా సమావేశమై సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతామని అన్నారు. మంత్రి అమర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు విషయంలో చిత్తశుద్ధితో లేరని, పోరాటమే మేలని అధికశాతం పాత్రికేయులు అభిప్రాయపడ్డారు. నల్లబ్యాడ్జీలు ధరించి వైసీపీ కార్యక్రమాలకు కొంత కాలం హాజరు కావాలని, అప్పటికీ పరిష్కారం కాకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కాగా %ూ్యాఖఔజీ% యూనియన్ కు చెందిన నాయకులు కాంధ్రేగుల మోహన్, రామారావు, నటరాజ్, గంగాధర్, మణి కుమార్, నాయుడు తదితరులు ఫెడరేషన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి. కొండలరావు, కార్యదర్శి పి. రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు చాంద్ భాషా, పి. నాగ, తిమ్మాపాత్రుని రమేష్, పి. అజయ్, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేడ శ్రీనివాసరావు, పి. సురేష్, కె. భాను, కె. గణేష్, గోపాల్, చంద్రశేఖర్, సతీష్ నానాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ నూతన కమిటీని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గుండా రామకృష్ణ, అధ్యక్షులుగా వేగిరాజు రాధాకృష్ణంరాజు, ఉపాధ్యక్షులుగా సూర్య( ఆంధ్ర ప్రభ) తిరుమల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గూడూరి నాగరాజు, సహాయ కార్యదర్శిగా శెల బహ్మేంద్ర, కోశాధికారిగా కేతా సత్యనారాయణ, కన్వీనర్ గా ధనరాజ్ (నాని), సభ్యులుగా కలియుగం శ్రీనివాస రాజు, ఆదిత్య బాబి, బి .శివవర్మ, కేశిరెడ్డి తేజరావు, లాల్ రావు, జిల్లా న్యాయ సలహాదారుడుగా నక్క శివకుమార్ లను ఎన్నుకున్నారు.



## వినాయక విగ్రహాల పంపిణీ

ఎపిడబ్ల్యుజెఎఫ్, అనకాపల్లి ప్రెస్ క్లబ్, ఎపిబిజెఎల సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబరు 17 ఉదయం నెహ్రూ చౌక్ లో 1000 మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా జరిగింది. జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమాల నిర్వహించడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు, కుటుంబ సభ్యులు కూడా కలిసి పాల్గొనేందుకు అనువైన పలు కార్యక్రమాలను నిర్వహించాలని అనకాపల్లి జిల్లా శాఖ నిర్ణయించింది. ఆ నేపథ్యంలో వినాయకచవితి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షులు శేఖర్, కార్యదర్శి నాగ, బాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బి. కొండలరావు, పి. రామకృష్ణ, పూసర్ల రాజా, షణ్ముఖ, జగన్, సురేష్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా గౌతమ్

ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియాకు కొత్త జట్టు ఎన్నికైంది. న్యూఢిల్లీలో జరిగిన ప్రెస్‌క్లబ్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించారు. ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియాకు కొత్త టీమ్ ఎన్నికైంది. అధ్యక్ష, ఉపాధ్యక్షుడు సహా పలు పదవులకు నిర్వహించిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా నూతన అధ్యక్షుడిగా గౌతమ్ లహిరి ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి గౌతమ్ లహిరితో పాటు ప్రశాంత్ టాండన్ పోటీ పడగా గౌతమ్‌కు 861 ఓట్లు రాగా టాండన్‌కు 277 ఓట్లు మాత్రమే వచ్చాయి. అలాగే, ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా మనోరంజన్ భారతి, సెక్రటరీ జనరల్‌గా నిరజ్ ఠాకూర్, సంయుక్త కార్యదర్శిగా మహ్మద్ మహ్తాబ్ ఆలం ఎన్నికయ్యారు. అలాగే, ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియాలో కోశాధికారి పదవికి ముగ్గురు పోటీపడగా మోహిత్ దుబే విజయం సాధించారు. దీంతో పాటు మేనేజింగ్ కమిటీకి 16మంది సభ్యులు ఎన్నికయ్యారు. వీరిలో అనిశ్ కుమార్, అష్రాఫ్ అలీ, అసీష్ గుప్తా, జితిన్ గాంధీ, మన్వీందర్ వశిష్ఠ్, మయాంక్ సింగ్, మేఘన ధూలియా, మహ్మద్ అబ్దుల్ బారి మసౌద్, నళినీ రంజన్ మహంతి, ప్రజ్ఞాసింగ్, రవీందర్ కుమార్, శంకర్ కుమార్ ఆనంద్, సునీల్ నేగి, సురభి కంగ, తేలప్రోలు శ్రీనివాసరావు, వినీత ఠాకూర్ ఉన్నారు.

# గణేష్ పత్రిక ఎడిటర్ సత్యనారాయణ గుప్తా అక్రిడేషన్ పునరుద్ధరించాలి

### కలెక్టర్‌కు ఏపీడబ్ల్యుజెఎఫ్ వినతి

గణేష్ పత్రిక ఎడిటర్ సత్యనారాయణ గుప్తా అక్రిడేషన్ కార్డును కాంగ్రెస్ పార్టీలో ప్రధాన కార్యదర్శిగా ఉంటూ, అధికారిక పర్యక్రమాల్లో పాల్గొన్నారన్న నెపంతో అక్రిడేషన్ కార్డును రద్దు చేయడం గురించి ఏపీడబ్ల్యుజెఎఫ్, జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సృజనను కలిసి వినతిని అందించడం జరిగింది. ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, టి.మద్దిలేటి, జేఏసీ చైర్మన్ సత్యన్న, ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, నగర అధ్యక్షులు శివ కుమార్, నగర కార్యదర్శి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, నగర నాయకులు శ్రీరామ్, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు వినతిని అందించి మాట్లాడారు. 30 సంవత్సరాలు జర్నలిస్ట్ వృత్తిలో ఉన్నారని అలాంటి వ్యక్తికి ఎలాంటి ముందస్తు నోటీస్ ఇవ్వకుండా అక్రిడేషన్ రద్దు చేయడం బాధాకరమని ఒక ప్రజా ప్రతినిధిగా ఆయన లేరని అధికారులు 16 (ఏ) ప్రకారం తొలగించినట్టు కనపరిచారని ఆ జి.ఓ లో ఎక్కడ కూడా రాజకీయ పార్టీలో పని చేసే వారికి అక్రిడేషన్ కార్డు తొలగించాలనే నియమం లేదని కలెక్టర్‌కు తెలిపారు. వెంటనే సత్యనారాయణ గుప్తా అక్రిడేషన్ కార్డుని పునరుద్ధరించాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ సృజన ఈ విషయం తన దృష్టికి రాలేదని డి.డితో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



# జర్నలిస్టులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

**కడప జిల్లా ఎస్పీకి జర్నలిస్టు సంఘాల వినతి**


కడప జిల్లా వేంపల్లి మండల విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌కు సెప్టెంబరు 21న జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే కవరేజ్ చేయడానికి వెళ్లిన 9 మంది పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించారని జిల్లా ఎస్పీకి సమర్పించిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.. ఇసుక అక్రమంగా తరలిస్తున్న ప్రాంతంలో అనుమతులు లేవని స్వయానా వేంపల్లె రెవెన్యూ అధికారులు చెబుతున్నప్పటికీ జెపి కన్స్ట్రక్షన్ వారు ఇసుకను తరలిస్తున్నటువంటి విషయాన్ని ఎస్పీ కి జర్నలిస్ట్ సంఘాల నేతలు రామసుబ్బారెడ్డి, నారాయణ, శ్రీనాథ్ రెడ్డి వివరించారు. ఫిర్యాదుదారుడు తన ఫిర్యాదులో జర్నలిస్టు పనిచేసే సంస్థల పేర్లు నమోదు చేయకున్నా స్థానిక ఎస్ఐ తిరుపాల్ నాయక్ అత్యుత్సాహంతో మీడియా సంస్థల పేర్లను కూడా ఎఫ్ఐఆర్లో చేర్చారని వారు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.. జర్నలిస్టు సంఘాల నేతల వాదనకు జిల్లా ఎస్పీ స్పందిస్తూ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులపై విచారణ చేయించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘాల నేతలు రామాంజనేయులురెడ్డి, నూర్ భాషా, రాజు, సిద్దయ్య, బాలకృష్ణ, సుదర్శన్, శివకేశవరెడ్డి , సుబ్బారెడ్డి , జర్నలుస్టులు జయచంద్ర , ఏవి సుబ్బారెడ్డి , రఘునాథరెడ్డి , ఖదీర్ , గఫార్, రహీంతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టు సచ్చిదానందమూర్తి కన్నుమూత

సీనియర్ పాత్రికేయుడు, ద వీక్ పూర్వ రెసిడెంట్ ఎడిటర్ కె ఎన్ సచ్చిదానందమూర్తి (75) తుది శ్వాస విడిచారు. కర్ణాటకలోని కోలార్‌కు చెందిన ఆయన ఢిల్లీలో యూఎన్ఐ వార్తా సంస్థ విలేకరిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కొంతకాలం, వీక్ పత్రికకు 20 ఏళ్లకు పైగా పనిచేశారు. దినపత్రికల అక్రిడిటేషన్ కమిటీ, ప్రెస్‌కౌన్సిల్, భారతీయ సంపాదకుల సంఘానికి కార్యదర్శిగా సేవలందించారు. కర్ణాటక మాధ్యమ అకాడమీ రాజయోత్సవ



పురస్కారాలు అందుకున్నారు. సచ్చితానందమూర్తి కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మరణించారు. మాజీ ప్రధాని హెచ్‌డి దేవ గౌడ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి యదియూరప్ప,హెచ్‌డి కుమారస్వామి తదితరులు సంతాపం తెలియజేశారు. ఆయన మృతి జర్నలిజానికి తీరనిలోటని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు అధ్యక్ష, సెక్రటరీ జనరల్ ఎన్.కె.పాండే, ఎన్.కొండయ్యలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# జర్నలిస్టు వెంకటరమణ మృతి

అనకాపల్లి జిల్లాకు చెందిన మన జర్నలిస్టు మిత్రుడు నల్లల వెంకటరమణ అకాల మృతి చెందారు. ఆయన సారధ్యంలో ఆంధ్రావాయిస్ పత్రిక వెలువడుతున్నది. ఆయన సీనియర్ జర్నలిస్టు. వెంకటరమణ మరణవార్త తెలిసిన వెంటనే తోటి జర్నలిస్టులు, మిత్రులు పెదగుమ్ములూరులోని ఆయన స్వగృహానికి వెళ్ళి నివాళు లర్పించారు. ఆయన మృతి పట్ల అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేష్, బి.ఈశ్వర్‌లు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# విలేకరుల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## కడప జిల్లా వేంపల్లి మీడియా పై పోలీసుల దాష్టీకం అన్యాయం

కడప జిల్లా వేంపల్లిలో జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తే పోలీసులు వారిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అని రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఫెడరేషన్ జిల్లా శాఖలు స్పందించాయి. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే కడప జిల్లా శాఖ అధ్యక్షుడు చంద్రమోహనరాజు స్థానిక జర్నలిస్టులతో కలిసి జిల్లా ఎస్పికి అక్రమ కేసులను తొలిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కడప జిల్లా కేంద్రంలోని జర్నలిస్టు సంఘాలు ప్రెస్‌క్లబ్‌లో సమావేశమై జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏపీడబ్ల్యూ జె ఎఫ్ ఏలూరు జిల్లా అడహాక్ కమిటి నిరసన తెలిపింది. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఏలూరు జిల్లా ఏపీడబ్ల్యూ జె ఎఫ్ అడహాక్ కమిటీ సభ్యులు కె ఎస్ శంకర రావు, ఎస్ డి జబీర్,ెక సోమ శేఖర్, కె.గంగరాజు, కె శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ కన్వీనర్ గుండా రామ కృష్ణ కోరారు.

### మీడియా పై పోలీసుల దాడి అన్యాయం

సమాజ శ్రేయస్సు కోరుతూ కడప జిల్లా వేంపల్లి లోజర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తే పోలీసులు వారిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అని ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూ జె ఎఫ్) ఏలూరు జిల్లా అడహాక్ కమిటీ నిరసన తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఫెడరేషన్ నేతలు ఓ ప్రకటనలో ఇది దారుణం అని ఖండించారు. కడప జిల్లా వేంపల్లి లో వివిధ పత్రికలకు చెందిన పలువురు జర్నలిస్టుల పై ఇసుక అక్రమ రవాణా దారులిచ్చిన అసత్య అసంబద్ధ ఫిర్యాదు పై ఏ విచారణ జరపకుండా కేసులు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఏలూరు జిల్లా ఏపీడబ్ల్యూ జె ఎఫ్ అడహాక్ కమిటీ సభ్యులు కె ఎస్ శంకర రావు,ఎస్ డి జబీర్,కె సోమ శేఖర్ ,కె.గంగరాజు, కె శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ కన్వీనర్ గుండా రామ కృష్ణ తదితరులు కోరారు.



పల్నాడు జిల్లా నరసరావుపేటలో సీనియర్ జర్నలిస్టులను సి.ఆర్.మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సత్కరించిన దృశ్యం



# దాడుల నిరోధానికి పోరాటాలే మార్గం

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

మీడియాపై జరుగుతున్న దాడిని రాజకీయ పోరాటాల ద్వారా ఎదురుకోవాలని కడప జిల్లా సిపిఎం కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. కడప స్థానిక వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఎ.జె), ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) ల సంయుక్త ఆధ్వర్యంలో కడప జిల్లా జర్నలిస్టుల సమావేశం చంద్రమోహన్ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల అక్రమ అరెస్టులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని దాని జీవనాధారమైన భావ ప్రకటన స్వేచ్ఛ పౌర హక్కులు ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కడం మోడీ పాలనలో కొత్తేమీ కాదన్నారు. ఢిల్లీ పోలీసులు జర్నలిస్టులపై దాడులు చేసి వారి ఫోన్లు లాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీరెడ్డి, అక్బర్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, స్వచ్ఛంద సేవా నాయకులు సలావుద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అన్వేష్ ,శివకుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కాషాయ నేత అనుచిత వ్యాఖ్యలు


ఎన్నికల్లో విజయం సాధించాలంటే అన్ని రకాల పనులకు సిద్ధం కావాలని రాజకీయ నాయకులు భావిస్తుంటారు. అందుకు అనుగుణంగా తమ అనుచరగణాన్ని సిద్ధం చేసుకుంటారు. ప్రత్యేకించి సానుకూల ప్రచారం సాగించడం, వ్యతిరేక ప్రచారం లేకుండా చూసుకోవడం అందులో అత్యంత ప్రధానమైన అంశం. దానిపై దృష్టి సారించేందుకు బిజెపి అన్ని దారులు వెతుక్కుంటున్నది. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎన్ని అడ్డదారులైనా తొక్కేందుకు కాషాయ నేతలు సంసిద్ధమయ్యారు. ఓట్లు రాబట్టేందుకు ఎన్ని కుయుక్తులకైనా తెరలేపేందుకు కమలనాధులు కసరత్తు సాగిస్తున్నారు. మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ భవన్‌కులే కార్యకర్తలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బీజేపీ బరితెగింపును బట్టబయలు చేశాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర సర్కార్‌పై, బీజేపీపై ఎలాంటి ప్రతికూల వార్తలు రాకుండా జర్నలిస్టులను మచ్చిక చేసుకోవాలని ఆయన కార్యకర్తలతో చెప్పుకొచ్చారు. అహ్మద్‌నగర్‌లో బ్లాక్ కమిటీ కార్యకర్తలతో చంద్రశేఖర్ భవన్‌కులే మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాసి రాద్ధాంతం సృష్టించే జర్నలిస్టుల జాబితాను తయారుచేసి వారి కదలికలను, రిపోర్ట్స్‌ను పసిగట్టాలని కోరారు. జర్నలిస్టుల నుంచి కేవలం పాజిటివ్ వార్తలే వచ్చేవిధంగా చూసుకోవాలని పార్టీ కార్యకర్తలకు ఆయన హితబోధ చేశారు. ప్రతికూలంగా వార్తలు రాసే జర్నలిస్టుల జాబితాను రూపొందించి వారికి తరచూ టీ ఆఫర్ చేయాలని, వారిని దాబాలకు తీసుకువెళ్లి బాగా చూసుకోవాలని, ప్రతికూల వార్తలు రాకుండా మేనేజ్ చేయాలని హితవు పలికారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న ఘనకార్యాలను జర్నలిస్టులు హైలైట్ చేయడం లేదని వాపోయారు. చంద్రశేఖర్ వ్యాఖ్యలపై విపక్షాలు విరుచుకుపడ్డాయి. జర్నలిస్టులను బీజేపీ బెదిరిస్తోందని కాంగ్రెస్ నేత విజయ్ వడెటివార్ దుయ్యబట్టారు.



# ఆనంద్‌కుమార్ కన్నుమూత


న్యూఢిల్లీలో జర్నలిస్టుగా సుదీర్ఘకాలం నుంచి పనిచేసిన యు ఆనంద్‌కుమార్ సెప్టెంబరు 26 రాత్రి కన్నుమూశారు. ఆనంద్ ఢిల్లీలో 35 ఏళ్లుగా వివిధ మీడియా సంస్థల్లో జర్నలిస్టుగా పనిచేశారు. తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పని చేశారాయన. తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. అనారోగ్యంతో ఢిల్లీలోని సర్దార్ పటేల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆనంద్ మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు (ఎ.పి.బి.జె.ఎ)లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి.

# ప్రముఖ కార్టూనిస్ట్ అజిత్ నినన్ కన్నుమూత



మైసూర్ : ప్రముఖ కార్టూనిస్ట్ అజిత్ నినన్(68) సెప్టెంబరు 8వ తేదీ శుక్రవారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఇండియా టుడే, టైమ్స్ ఆఫ్ ఇండియాలో అజిత్ నినన్ తన కార్టూన్స్‌తో పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నారు. అజిత్ తన అపార్ట్‌మెంట్‌లో హఠాన్మరణం చెందారని, గుండెపోటుతో ఆయన మరణించాడని భావిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. అజిత్ నినన్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత రెండేండ్లుగా మైసూర్‌లో అజిత్ కుటుంబం నివసిస్తుండగా, ఆయన భార్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో గోవాలోని కూతురు వద్దకు వెళ్లింది. మరణించిన సమయంలో కార్టూనిస్ట్ ఒక్కరే ఇంట్లో ఉన్నారని కుటుంబసభ్యులు తెలిపారు. పిల్లల మ్యాగజైన్ టార్గెట్‌లో డిటెక్టివ్ మూచ్‌వాలా తన ప్రముఖ కార్టూన్ క్యారెక్టర్లలో ఒకటిగా పేరొందింది.

# జర్నలిస్టు గోపీనాథ్ మృతి



విజయవాడ ఆంధ్రప్రభ ఎడిషన్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన పివిఆర్ గోపీనాథ్ సెప్టెంబరు 25వ తేదీ మరణించారు. ఆయన ఆంధ్రప్రభ విజయవాడ ఎడిషన్‌లో సుదీర్ఘ కాలం పని చేశారు. స్నేహశీలి, సీనియర్ జర్నలిస్టు. భాష మీద పట్టున్న వ్యక్తి. మంచి రాతగాడు. కష్టమొచ్చినా సంతోషం వచ్చినా తట్టుకోలేడు. కుండబద్దలు కొట్టినట్టుగా తమ అభిప్రాయం వ్యక్తం చేసే నిర్మొహమాటి. తను చెప్పాలనుకున్నది చెప్పి మీరేం చెప్పినా నాకు వినపడదుగా అని వెళతాడు. అటువంటి మిత్రుడు కన్నుమూయడం బాధాకరం. ఆయన మృతికి ఎపిడబ్ల్యుజెఎఫ్ విజయవాడ నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్‌లు సంతాపం వ్యక్తం చేశారు.



# జర్నలిస్టు నందు మృతి

మన మిత్రుడు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సీనియర్ జర్నలిస్ట్ నందు బాబు అక్టోబరు 30న ఆకాలంగా మరణించారు. ఈయన మృతి తీవ్రంగా కలచి వేసింది. నందుకి నివాళులు అర్పిస్తూ ఆయన కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.



న్యూస్‌క్లిక్‌పై నిఘా సంస్థల దాడికి నిరసనగా ఒంగోలులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు

న్యూస్‌క్లిక్‌పై నిఘా సంస్థల దాడికి నిరసనగా కర్నూలులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు







న్యూస్‌క్లిక్‌పై నిఘా సంస్థల దాడికి నిరసనగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు



న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాకు ఎన్నికైన నూతన నాయకత్వం


వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN
లబ్ధిదారుల సంఖ్య 52,57,263
నేటి వరకు అందించిన లబ్ధి
రూ. 31,005.04 కోట్లు..